


# నవభూమి

## జిల్లా అనుబంధం

07 డిసెంబర్,2024 శనివారం పేజీలు:8

www.epaper.navabhoomi.in




## రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలకి

# భూభారతి ద్వారా శాశ్వత పరిష్కారం

### భూభారతి సర్వే పైలట్ ప్రాజెక్టు ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 4:**దేశ చరిత్రలో అరుదైన చట్టం భూభారతి టిఆర్ఎస్ నేతలు వారి అనుచరుల కోసం ధరణి చట్టాన్ని తీసుకువచ్చారు.. భూ సమస్యలన్నీ ధరణితోనే వచ్చాయి పార్ట్ బి లోని భూములు అర్హులకు అప్పగిస్తాం.. ఇకనుంచి అసైన్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తాం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు దేశ చరిత్రలో అరుదైన చట్టం భూభారతి.. రైతుల భూములు సర్వే చేయించి సంపూర్ణంగా సరిహద్దులు గుర్తించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడమే ఈ చట్టం లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మధిర నియోజకవర్గం ములుగుమాడులో భూభారతి చట్టం కింద పైలెట్ సర్వే ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగించారు. తెలంగాణ రైతాంగం ఎదురుకుంటున్న సమస్యలకి భూభారతి చట్టం ద్వారా శాశ్వత పరిష్కారం చూపిస్తాం అన్నారు. ఇప్పటివరకు రైతులు తమ భూ సమస్యల కోసం రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయారు ఇకపై ఆ పరిస్థితి ఉండదు అని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలకు ధరణి సమస్యల నుంచి విముక్తి కల్పించాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి భూ సమస్యల పరిష్కారం కోసం వివిధ రాష్ట్రాల్లో పర్యటించి చారిత్రాత్మక చట్టాన్ని మన ముందుకు తీసుకువచ్చారని తెలిపారు. భూభారతి చట్టాన్ని రూపొందించిన రెవిన్యూ మంత్రి ఖమ్మం జిల్లా వాసి కావడం గర్వకారణం అన్నారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత తెచ్చిన 3 భూ చట్టాలు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే వచ్చాయని అన్నారు. వాటి ద్వారా రాష్ట్ర రైతులకు, ప్రజలకు వారి భూమిపై భరోసా ఉండేది అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి చట్టం రైతుల హక్కులను కాల రాసింది. అసలు రైతును ఆగం..ఆగం చేసింది. భూమికి సంబంధించిన సమస్యలన్నీ ధరణితోనే వచ్చాయి అన్నారు. టిఆర్ఎస్ నాయకులు వాళ్లకు కావాల్సిన వ్యక్తులకు భూములు కట్టబెట్టి తిరిగి సవరణ చేసే అవకాశం లేకుండా ధరణి చట్టాన్ని తీసుకువచ్చారు.. పది ఎకరాల భూమి ఉంటే 17 ఎకరాలకు పాస్ బుక్కులు ఇచ్చారు, భూములు లేకుండానే వందల ఎకరాలకు పాస్బుక్కులు ఇచ్చిన చరిత్ర టిఆర్ఎస్ ప్రభుత్వానిది అని తెలిపారు.ఎన్నికల ముందు పిసిసి అధ్యక్ష హెూదాలో రేవంత్ రెడ్డి భారీ సభలు నిర్వహిస్తూ మరోవైపు సిఎల్పీ నేతగా తాను పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా చెప్పినట్టుగా ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో వేసాం, ప్రజలకు అనువైన చట్టాన్ని తీసుకువచ్చా అన్నారు. భూ సంస్కరణ ల చట్టంలో భాగంగా రాష్ట్రంలో 26 లక్షల ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచింది. దానిని బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టంలోని పార్ట్ బి లో పెట్టింది.. ఎటువంటి విచారణ చేయలేదు అని డిప్యూటీ సీఎం తెలిపారు. తిరిగి ఆ అసైన్డ్ భూములన్నిటిని విచారించి అర్హులైన హక్కుదారులందరికీ భూ పట్టాలు ఇచ్చి వారి భూమిలో కూర్చోబెడతాం అని తెలిపారు. భూమిలేని పేదలకు సాగుభూమి, ఇళ్ల స్థలాలు ఇచ్చే ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోని అసైన్డ్ కమిటీలను భూభారతి చట్టంతో తిరిగి ప్రారంభిస్తున్నాం. గత పది సంవత్సరాలు పాటు అసైన్మెంట్ కమిటీలు జరగకపోవడంతో అనేక రకాల భూ సమస్యలు ఉత్పన్నం అయ్యాయి అన్నారు. ఆబాది భూమిని సర్వే చేసే అవకాశం కొత్త చట్టం కల్పిస్తుంది. ప్రతి సంవత్సరం రెవెన్యూ సదస్సులు నిర్వహించి. గ్రామసభలో ఎవరు భూములు అమ్మారు.. భూ రికార్డుల్లో జరిగిన మార్పులను గ్రామ సభ ద్వారా వివరించే అవకాశాన్ని భూభారతి చట్టం కల్పిస్తుందనీ తెలిపారు. భూభారతి చట్టం ప్రజలు సాధించిన విజయం, రైతులు భూమికి ఉన్న న్యాయబద్ధమైన హక్కులను కొలిచి అప్పగిస్తాం. పైలట్ ప్రాజెక్టు కింద సర్వే చేపడుతున్నాము అంటే ములుగుమాడు ఊరంతా కదిలి వచ్చింది. దీనిని బట్టి అర్థమవుతుంది ఈ చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి గొప్ప కీర్తి రాబోతుందని స్పష్టం చేశారు.భూభారతి చట్టం మన అందరిదీ అవగాహన చేసుకోవాలి పది మందికి వివరించాలి అన్నారు.







## అర్హులందరికీ దశల వారీగా

# ఇందిరమ్మ ఇండ్లు

- రాజకీయాలకతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు
- ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు
- టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏదులాపురం ప్రజలకు పట్టాలు పంపిణీ

చేసిన రెవెన్యూ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## 'సిందూర్' సైనికుడు సంపత్‌కు టీడబ్ల్యూజేఎఫ్ సన్మానం



**ఖమ్మంనగరం, నవభూమి, జూన్ 4:** ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న ఆర్మీ వీరుడు కొత్త సంపత్ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), ఖమ్మం జిల్లా కమిటీ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సన్మానించారు. స్థానిక టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆర్మీ వీరుడు సంపత్ కు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం టీడబ్ల్యూజేఎఫ్ బృందం సంపత్ ను సన్మానించింది. ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన సంపత్ లాంటి ఆర్మీ వీరులను సన్మానించికోవాల్సిన అవసరం అందరిపై ఉందని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రభుత్వమే ఓ బాధ్యతగా ఆపరేషన్ సింధూర్ ఆర్మీ వీరులను గౌరవించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఓ బాధ్యతాయుతమైన జర్నలిస్టు సంఘంగా ఫెడరేషన్ తరఫున సింధూర్ వీరుడు సంపత్ ను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తమ యూనియన్ కు చెందిన జర్నలిస్టు సోదరుడు కొత్త యాకేష్ తమ్ముడైన సంపత్ ఆపరేషన్ సిందూర్ లో పాల్గొనటం... మా అందరికీ గర్వకారణమన్నారు. యుద్ధ వీరులను సన్మానించుకోవడం ఓ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా బాధ్యులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కొత్త యాకేష్, యెగినాటి మాధవరావు, కూరాకుల గోపీ, కె. వెంకటరత్నం, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, పత్తి శ్రీనివాస్, యాస లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి చట్టం

### రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ జూన్ 4 నవభూమి ప్రతినిధి:** అపరిష్కృతంగా వున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని చేపట్టిందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం అవగాహనపై గ్రామా గ్రామాన సదస్సులు ఏర్పాటు చేసి, రైతుల వద్ద నుండి దరఖాస్తులు చేపట్టడం జరుగుతున్నది. అందులో భాగంగా పాల్వంచ పట్టణం పరిధిలోని పాత పాల్వంచలో గ్రామ సదస్సు ను బుధవారం నిర్వహించారు. ఈ సదస్సులో కొత్వాల పాల్గొని దరఖాస్తు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధరణి పేరుతొ రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్న విషయాన్నీ గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి ని ప్రవేశపెట్టిందని, భూములకు సంబందించిన వివాదాల పరిష్కారానికి శ్రీకారం చుట్టిందన్నారు. భూ సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. భూ భారతి పోర్టల్ ను రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దారా ప్రసాద్, పట్టణ రెవెన్యూ అధికారి ఎస్ రవికుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోండం వెంకన్న, కందుకూరి రాము, మాలోత్ కోటినాయక్, కరీం, మాదిరాజు మధు, ఖాజామియ తదితరులు పాల్గొన్నారు.





### అర్హులందరికీ దశల వారీగా

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

- రాజకీయాలకతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు

**ఖమ్మం నవభూమి బ్యూరో, జూన్ 4:** అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మంత్రివర్యులు టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాలలో ఆనందం చూస్తుంటే తాను భావోద్వేగానికి లోనయ్యానని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందని అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ద పేద ప్రజల ఇండ్లపై పెట్ట లేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు. 22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ప్రజా ప్రభుత్వం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు, చెంచులకు పూర్తి స్థాయిలో మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పెట్టె ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నా మని అన్నారు. 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు. ప్రస్తుతం ప్రజలకు అందించే ఇండ్లు మొదటి విడత మాత్రమేనని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని, ఏదులాపురం మున్సిపాలిటీ లో ప్రస్తుతం 520 మందికి ఇల్లులు మంజూరు చేసినట్లు, ఇంకా అర్హులున్నారని, వారికి కూడా ఇస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, నాణ్యమైన ఇల్ల నిర్మాణంపై జిల్లా స్థాయి అధికారి నుంచి పంచాయతీ కార్యదర్శి వరకు అవసరమైన శిక్షణ అందించామని, పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందస్తుగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఇప్పటి వరకు 50 ఇండ్లు పూర్తి చేశామని, 500 ఇండ్లు వివిధ దశలలో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇంటి నిర్మాణం పురోగతి ఆధారంగా లబ్దిదారుల ఖాతాలో డబ్బులు ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేస్తున్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో మొదటి విడతలో 17 వేల పైగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రజాధనం భారీగా ప్రభుత్వం వినియోగిస్తున్న నేపథ్యంలో పూర్తి స్థాయిలో సద్వినియోగం జరిగేలా చూస్తున్నామని, అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇండ్లు మంజూరు చేయడం లేదని అన్నారు. పేదలకు ఇండ్లు మంజూరు చేస్తే వారి జీవితంలో మంచి మార్పు వస్తుందని, అటువంటి అవకాశం మంత్రి వర్యులు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు మంజూరు కాలేదని, ప్రజా ప్రభుత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రావు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## భూములకు పట్టాలివ్వండి: సిపిఐ నాయకుల విజ్ఞప్తి

**కొత్తగూడెం జూన్ 4 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవి పల్లి మండలం బంగారు చెలక గ్రామపంచాయతీలో గతంలో ఆన్లైన్ నుండి తీసివేసిన రెండు వేల ఎకరాలు అసైన్మెంట్ భూములు, వాటిని కొత్త భూభారతి చట్టం ద్వారా రైతులందరికీ హక్కు పత్రాలు అందజేయాలని గ్రామ సిపిఐ నాయకులు శ్రీరామ్ ఆధ్వర్యంలో కలెక్టర్ జీతేష్ వి పాటిల్ ను కోరారు. రెవెన్యూ సదస్సు కోసం బుధవారం గ్రామానికి వచ్చిన కలెక్టర్ కు ఈ భూ,స్థానిక సమస్యలు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తరఫున వివరించారు. ఈ ప్రాంతంలో వ్యవసాయ భూములకి నీరు లేకపోవడం వల్ల ఒక్క పంట మాత్రమే పండిస్తున్నారని, నీటి సమస్యను పరిష్కరించేందుకు పాల్వంచ మండలంలోని ఎర్ర సాని ప్రాజెక్టును సామర్థ్యాన్ని పెంచి, కుడి, ఎడమ కాలువలను పొడిగించాలని విన్నవించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సమస్యని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కంఠం సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ దారా శ్రీనివాసరావు, ఏ ఐ వై ఎఫ్ నాయకులు పారిపర్తి రాజు, కంఠం శేఖర్ పాల్గొన్నారు



## అథ్లెటిక్,కవి, పోలీస్ ప్రసాద్‌కు ఘనసత్కారం



**భద్రాచలం జూన్ 4 నవభూమి ప్రతినిధి:** పట్టుదల దీక్షతో ఎన్నో కళలను సాధించిన అభినయ కళాకారుడు, తెలంగాణ కళరత్న అవార్డు గ్రహిత, సమాజ శ్రేయోభిలాషి, అశేష జన ఆత్మీయ సంపణ్ణుడు, సరస్వతి కటాక్ష పరుడు, నిత్య కళా తపస్వి, నిరాడంబర జీవనశైలి, సహృదయత, నిగర్వి,మాస్టర్ అథ్లెటిక్స్ లో నేషనల్ గోల్డ్ మెడల్ విన్నర్,మన భద్రాద్రి ముద్దు బిడ్డ కవి పోలీస్ ప్రసాద్. కు భద్రాచలం బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మెమంటో పుష్పగుచ్చం తో పాటు సన్మానించారు . 2026 ఫిబ్రవరి 6న అబుదాభి, దుబాయ్ లో జరిగే అంతర్జాతీయ అథ్లెటిక్స్ ఓపెన్ మీట్ కు అర్హత సాధించినందుకు బీసీ ఐక్య వేదిక పోలీస్ ప్రసాద్ కు అభినందనలు తెలియజేశారు. బీసీ ఐక్య సమితి జిల్లా అధ్యక్షులు బొలిశెట్టి రంగారవు మాట్లాడుతూ విజయం సాధించాలి అంటే కృషి, పట్టుదల, నిరంతర శ్రమ, వినయ విధేయతలు ఉండాలని, అవన్నీ పోలీస్ ప్రసాద్ కు భగవంతుడు ఇచ్చిన వరమని, ఇటువంటి పోలీస్ ప్రతి పోలీస్ స్టేషన్ లో ఉండాలని చెప్పారు. సభలో ఉపాధ్యాయక్షులు, కార్యదర్శి, చారి, మల్లుబాబు, బండారి నాగేశ్వరావు, పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం



**కొత్తగూడెం జూన్ 4 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో జూన్ 2,3 తేదీల్లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో రాష్ట్ర సాధనలో అగ్రభాగాన నిలిచిన ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఉద్యమకారులకు శాలువాలతో సత్కరించి మెమొంటో ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మంజూర్, మసూద్, మంతపురి రాజు గౌడ్, చెరుకు అశోక్, సమి, ఇజ్జగాని రవి గౌడ్, హసీబ్, బొల్లం భాస్కర్, మురళీకృష్ణ, గడ్డం సీతారాములు, సురేష్ నాయక్, జాని, అప్పల నాయుడు, ఆదిల్, మౌలాలి, రాజ్ కుమార్, ఆకుల రాములు తదితరులను సన్మానించారు. కార్య నిర్వాహకులు కొండల్ రావు, బిక్కసాని సుధాకర్, ఎల్లారావు, నర్సింహా కుమార్, రామదాసు పాల్గొన్నారు

## నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించండి

### జీఎంకి సిపిఐ బృందం మెమోరాండం

**కొత్తగూడెం జూన్ 4 నవభూమి ప్రతినిధి:** రామవరం ఏడు వార్డుల నిరుద్యోగ యువతకు సింగరేణి కార్పొరేట్ సెక్యూరిటీ గార్డ్ నియమకాలలో దరఖాస్తు పెట్టుకునే అవకాశం కలిపించి రామవరం నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సింగరేణి జనరల్ మేనేజర్ మెమోరండం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం సింగరేణి కార్పొరేట్ సెక్యూరిటీ గార్డ్ నియామకాల పద్ధతి సరైనది కాదని రామవరం నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకుంటుంటే వారి దరఖాస్తు తీసుకోకుండా మీకు అవకాశం లేదనడం విడ్డూరంగా ఉందని కొత్తగూడెం మున్సిపాలిటీలో భాగం రామవరం కాదా అని వారు ప్రశ్నించారు, రామవరం నిరుద్యోగ ఎస్సీ ఎస్టీ బీసీ యువతకు న్యాయం జరిగే విధంగా సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జలయ్య, ఎస్ కే, ఫహీమ్ దాదా, భూక్య శ్రీను, గుగులోత్ నగేష్, డబ్బేటి వంశీ తదితరులు పాల్గొన్నారు.



## నిరంతర ప్రక్రియగా

# ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం

- 8 కోట్ల రూపాయలతో దారేడు గ్రామానికి బీటీ రోడ్లు మంజూరు
- పేదలకు దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం సరఫరా







**ఖమ్మం నవభూమి బ్యూరో, జూన్ 4:** పేదలకు అందించే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగు తుందని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రివర్యులు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేటలో మునిసిపల్ సాధారణ నిధులు కోటి రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, ఖమ్మం రూరల్ మండలంలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దారేడు నుంచి కోటపాడు వరకు 4 కోట్ల 90 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, దారేడు నుంచి కోయచిలకకు 3 కోట్ల 74 లక్షలతో బీటి రోడ్డు మంజూరు చేశామని అన్నారు. దారెడు గ్రామానికి మొత్తం 8 కోట్ల రూపాయలతో రెండు రోడ్లను ఇందిరమ్మ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. మద్దివారి గూడెం నుండి పోలిశెట్టి గూడెం వరకు 3 కోట్ల 30 లక్షలతో నిర్మించనున్న 2 కిలో మీటర్ల బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, వారం రోజులలో పనులు ప్రారంభం అవుతాయని, నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి చేయాలని మంత్రి అన్నారు. తీర్థాల నుండి మద్దివారిగూడెం వరకు 4 కోట్ల 29 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నట్లు మంత్రి తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులలో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు. 22 వేల 500 కోట్ల రూపాయలను ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని, 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్





**భద్రాచలం జూన్ 4 నవభూమి ప్రతినిధి:** తాను స్వతాగా కుట్టు శిక్షణలో నేర్చుకున్నది పదిమందికి తెలియజేసి వారు కూడా కుట్టు శిక్షణ తీసుకొని తాను జీవనోపాధి పెంపొందించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించినట్లు అవుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీలో గిరిజన మహిళలు కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. మహిళలు కుట్టు శిక్షణ నేర్చుకున్న తర్వాత జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఎటువంటి ప్రణాళికలు రూపొందించుకుంటున్నారో వారిని అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ నెలరోజులపాటు శిక్షకులు అందిస్తున్న కుట్టు శిక్షణను శ్రద్ధతో మెలకువలు తెలుసుకొని వివిధ రకాల డిజైన్లను ఏ విధంగా రూపొందించాలో అడిగి తెలుసుకోవాలని అన్నారు. పూర్తిస్థాయిలో శిక్షణ తీసుకున్న తర్వాత ఒకరి మీద ఆధారపడకుండా సొంతంగా మీ గ్రామంలో కుట్టు మిషన్ షాపులు పెట్టుకొవాలని అన్నారు. మీ గ్రామంలోని చుట్టుపక్కల హ్యాబిటేషన్లో అందరితో పరిచయాలు ఏర్పరచుకొని ఎటువంటి రకాలు బట్టలు కుట్టించుకోవాలన్న మీ వద్దకే జనాలు వచ్చేలా చూడాలని అన్నారు. శిక్షకులు బ్లౌజ్, స్కర్ట్ ,యూనిఫామ్, పంజాబీ డ్రెస్, షర్ట్ ,నిక్కర్, ఫ్రాగ్ చుడీదారులు కుట్టడంలో బాగా పరిణితి చెందాలని, రాబోయే రోజుల్లో ఎంబ్రాయిడరింగ్ కూడ శిక్షణ అందిస్తామని, ప్రస్తుతం శిక్షణ తీసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు జారీ చేస్తామని, అవసరం ఉన్న మహిళలకు బ్యాంకు వారిని సంప్రదించి ముద్ర లోన్ ద్వారా తక్కువ వడ్డీతో కుట్టు మిషన్లు ఇప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడియం హరికృష్ణ, కుట్టు శిక్షణా శిక్షకురాలు వైదేహి మరియు గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జయరాజు స్ఫూర్తి, ముందు తరాలకు ఆదర్శం

### కలెక్టర్ జితేష్ వి పాటిల్

### జయరాజును సన్మానించిన కలెక్టర్



**కొత్తగూడెం జూన్ 4 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మీరు అందించిన స్ఫూర్తి, ప్రకృతి పర్యావరణ పరిరక్షణకు, సుందర సమాజ నిర్మాణానికి చేస్తున్న కృషి ముందు తరాల వారికి ఆదర్శంగా ఉంటుందని, కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ స్ఫూర్తిదాతగా కోటి రూపాయల నగదు బహుమతి అందుకున్న జయరాజును మంగళవారం రాత్రి కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేకంగా ఆహ్వానించి. ఘనంగా శాలువాతో సత్కరించి, మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో ప్రకృతి పరిరక్షణ కోసం మీతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. సన్మాన గ్రహీత జయరాజు మాట్లాడుతూ.. దేశం గర్వించే స్థాయిలో ఇంకుడు గుంతల నిర్మాణంలోనూ , రైతులకు మునగ సాగు ఎడల అవగాహన కల్పించడంలోనూ, జిల్లాను ముందు వరుసలో నిలపడం, జిల్లా ప్రజల అదృష్టం అన్నారు.ఈ సందర్భంగా జయరాజు, ప్రకృతి ఆశ్రమం కమిటీ సభ్యులు కలెక్టర్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి ఆశ్రమం సభ్యులు రాజేంద్రప్రసాద్, సైదులు, నాగ సీతారాములు, సుగుణారావు, వెంకట ముత్యం, సురేష్, వరలక్ష్మి, శోభారాణి, సాగర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి నారాయణ సేవలు చిరస్మరణీయం



**గార్ల, నవభూమి, జూన్ 4:** ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూనే పార్టీ పురోభివృద్ధికి విశేష కృషి చేస్తూ అమరత్వం పొందిన ఎల్లంకి లక్ష్మి నారాయణ సేవలు చిరస్మరణీయమని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్ అన్నారు. గార్ల సమీపంలోని రాం పురం లో లక్ష్మి నారాయణ నాలుగోవ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మి నారాయణ ఆశయ సాధనకు కార్యకర్తలు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,పార్టీ నాయకులు బిక్షమయ్య, రమేష్, పోతుల నరసింహారావు, మాగం లోకేష్, నాగేష్, ఉపేందర్ రెడ్డి, పిచ్చయ్య, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధరలకే ఎరువులు విక్రయించాలి



**కల్లూరు, నవభూమి, జూన్ 4:** కల్లూరులో బుధవారం ఎరువులు, పురుగుమందుల దుకాణాలను కల్లూరు ఎస్సై డి. హరిత, సివిల్ సప్లై డిటి సత్యనారాయణ, విజిలెన్స్ ఏఎస్ఐ టి. వెంకట కృష్ణ తనిఖీలు చేశారు. దుకాణాలలో రికార్డులను,స్టాక్‌ను పరిశీలించారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన ధరలకే ఎరువులు, పురుగుమందులు విక్రయించాలని, వినియోగదారులకు వెంటనే రసీదు అందజేయాలని తెలిపారు. నకిలీ మందులు, పురుగుమందులు విక్రయించరాదని హెచ్చరించారు. తనిఖీల అనంతరం దుకాణాల యజమానుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఆరోగ్య కేంద్ర సేవలు ప్రజలకు పూర్తి నమ్మకం కల్పించాలి







**ఖమ్మం/తిరుమలాయపాలెం, జూన్ 04:** రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, ఆరోగ్య కేంద్రాల పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించాలని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఫార్మసీ, ప్రాథమిక పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, చిన్నారులకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల స్టాక్, వివిధ రకాల ఔషధ వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. గర్భిణులకు అందించు వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 30 పడకల ఆసుపత్రిలోని క్యాజువాటీ లో నేరుగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అదనపు కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, రోగులతో సేవాభావంతో మెలుగుతూ, మెరుగైన వైద్యసేవలు అందించాలని తెలిపారు. సమయపాలన వైద్యాధికారులు, సిబ్బంది ఖచ్చితంగా పాటించాలన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను నిల్వ ఉంచుకోవాలన్నారు. సురక్షిత ప్రసవ కేలండర్ ప్రకారం గర్భిణీ స్త్రీలకు సరైన మందులు, సూచనలు ఇవ్వడం, సాధారణ ప్రసవాలపై ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని, విధిగా మందులను అందించాలని, దగ్గర ఉండి గర్భిణీలు క్రమం తప్పకుండా ఐరన్, విటమిన్ టాబ్లెట్లు వేసుకునే విధంగా చూడాలని తెలిపారు. తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ లో వైద్య సిబ్బంది కృషి చాలా అవసరమని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో ఉన్న ప్రతి మందుల వివరాలను తెలిసేలాగా బోర్డు పై వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, అధికారులు, తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి





**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 4:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రైతు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మన్నె ఉషా శారద తెలిపారు.బుధవారం మండల పరిధిలోని జమలాపురం రైతు వేదికలో రైతుసదస్సు తాసిల్దార్ ఉషా శారద,ఆర్ఐ రాజశేఖర్ఆధ్వర్యంలో నిర్వ హించారు.వెంకటాపురంగ్రామ పంచాయ తీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు ను(గ్రామసభలు)ఆర్ఐ రవికుమార్,యు డిసిఆధ్వర్యంలో నిర్వహించారు.జమలా పురంరెవెన్యూసదస్సులోమధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.రైతులు తమ భూములకు సంబంధించిన ఫిర్యాదులను అందజేశారు.తాసిల్దార్ ఉషా శారద మాట్లాడుతూ ప్రభుత్వం భూసమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం తీసుకు వచ్చిందనితెలిపారు.గతంలోధరణి చట్టం లో పరిష్కారంకానీ భూ సమస్యలకు భూ భారతిచట్టంలో పరిష్కరించేందుకు ప్రభు త్వం అవకాశం కల్పించిందని అన్నారు. సర్వే నెంబర్ తప్పులు,భూమి హెచ్చు తగ్గులు,రికార్డులలో తప్పుల నమోదు వంటి పలు సమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకునేందుకు వీలు కలుగుతుందని అన్నారు.రైతుల దగ్గర దరఖాస్తులు స్వీకరించి వారికి రసీదు అందిస్తున్నట్లు తెలిపారు.మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర సింహారావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చిందని గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వల్ల రైతులందరికీ భూసమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు.భూభారతి చట్టంలో రైతులఅన్నిసమస్యలు పరిష్కరించేందు కుఅవకాశం కల్పించారని తెలిపారు. జమలాపురం రైతు సదస్సులో 39 దరఖాస్తులు,వెంకటాపురం రైతు సదస్సు లో 64 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు.జమలాపురం రైతు సదస్సు వద్ద జమలాపురం పల్లె దవాఖాన వైద్యులు కుమారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది బాబా,నరేష్,సీతారామయ్య, రాజుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## సాగుదారులకు పట్టా హక్కు కల్పించాలి



**గార్ల, నవభూమి, జూన్ 4:** గార్ల మండలం మద్ది వంచ రెవిన్యూ పరిధిలోని 116, 119 సర్వే నెంబర్ లో గత ఏడు దశాబ్దాలుగా సాగు చేసుకొని జీవిస్తున్న పేదలకు పట్టా హక్కు కల్పించాలని బుధవారం మద్ది వంచలో జరిగిన రెవిన్యూ సదస్సులో న్యూ డెమోక్రసి పార్టీ కార్యకర్తలు అధికారులకు విజ్ఞప్తి చేశారు. మద్ది వంచ, కొత్త తండా గ్రామాలకు చెందిన కొందరు పేదలకు గతంలో పహాణిలు అందించగా రెవిన్యూ శిస్తు చెల్లించడం తో పాటు బ్యాంకు రుణాలు సహితం పొందుతున్నారని, అయినప్పటికి పట్టా హక్కు కల్పించక పోవడం తో ఆందోళన చెందుతున్నారన్నారు. గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సాగు దారులకు పట్టా హక్కు కల్పిస్తామని అధికారులు చెప్పారే ఏ ఒక్క సాగుదారుడికి పట్టా ఇవ్వలేదన్నారు. అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి సాగు దారులకు పట్టా హక్కు కల్పించాలని రెవిన్యూ సదస్సులో న్యూ డెమోక్రసి పార్టీ నాయకులు గౌని భద్రయ్య, గౌని మల్లేష్, కుసిని బాబు రావు, రమేష్ లు డిమాండ్ చేశారు.

# రేషన్ షాపులో వ్యత్యాసాలు





**కల్లూరు, నవభూమి, జూన్ 4:** స్థానిక మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామంలో బుధవారం పోలీసులు విజిలెన్స్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు తనిఖీ చేశారు. గ్రామానికి చెందిన 30వ నెంబర్ షాపులో 70 కేజీల బియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. రేషన్ డీలర్ పై కేసు నమోదు చేసినట్లు డిటి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎస్సై డి హరిత, విజిలెన్స్ ఏఎస్ఐ టి వెంకటకృష్ణ తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఎల్ఎస్ డబ్ల్యుఎస్ ద్వారా పలకల పంపిణీ

**రుద్రంపూర్ జూన్ 4 నవభూమి:** రామవరం పాత పోలీస్ స్టేషన్, నెహ్రూ బస్తి మూడు నాలుగు అంగన్వాడి కేంద్రంలో తంజావూరి కీర్తన పుట్టినరోజు సందర్భంగా లైట్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఎల్ ఎస్ డబ్ల్యు ఎస్ ప్రధాన కార్యదర్శి గుండ్ల రాజు డేవిడ్ ఆధ్వర్యంలో రామవరం టూ టౌన్ సిఐ ప్రతాప్ ముఖ్యఅతిథిగా పాల్గొని సుమారు 40 మంది విద్యార్థులకు పలకలు మరియు బలపాలు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ పిల్లలకి మొదట తల్లి ఒడి తరువాత మొదలయ్యే జీవితం అంగన్వాడి నుండి అని, పిల్లలు ఇక్కడి నుండే తమ జీవితంలో మొదట ప్రారంభిస్తారని, పిల్లలు మంచిగా చదువుకోవాలని, జీవితంలో పైకి రావాలని ఆశీర్వదించారు. అదేవిధంగా ఎల్ ఎస్ డబ్ల్యూ ఎస్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలని సంస్థ సభ్యులని అభినందించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్, సంస్థ అధ్యక్షులు మర్రి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గుండ్ల రాజు డేవిడ్, ఉపాధ్యక్షులు తంజావూరీ నరేష్, సహాయ కార్యదర్శి ధర్మపురి నరేష్, అంగన్వాడి టీచర్లు జ్యోతి, రాధిక, ఆయాలు భవాని, నిర్మల, ఏఎన్ఎం రాజేశ్వరి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# సింగరేణి అధికారులు అలసత్వం విడాలి





**కొత్తగూడెం జూన్ 4 నవభూమి ప్రతినిధి:** కార్మికులకు మెరుగైన వైద్యాన్ని అందించడంలో అలసత్వం విడాలని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావులు సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు. బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి ఆఫీస్ ఎదుట టిబిజికేఎస్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్యం కోసం చేపట్టిన నిరసన దీక్షకు వారు హాజరై ప్రసంగించారు.కార్మికుల రక్తంతో సింగరేణి సంస్థ లాభాల బాటలో నడుస్తున్నప్పటికీ వారికి మెరుగైన వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించడానికి వారు. తీవ్రంగా తప్పుపట్టారు. సింగరేణి కార్మికులు పుడమి తల్లి గర్భంలోకి వెళ్లి అసమాన ధైర్యసహసాలతో ఉగ్గు ఉత్పత్తి చేస్తున్నారని వారు కొనియాడారు.టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ అడగకముందే అనేక హక్కులు సౌకర్యాలు కల్పించారని వారు గుర్తు చేశారు. వేల కోట్ల రూపాయల లాభాలతో నడుస్తున్న సంస్థలో బీపీ, షుగర్ మందుల గోలీలు లేకపోవడం బాధాకరమని అన్నారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి మాట్లాడుతూ సింగరేణిలో ప్రస్తుతం అమలులో ఉన్న మెడికల్ రిఫరల్ విధానాన్ని సమీక్షించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డు ఇవ్వాలని, సూపర్ స్పెషలిస్ట్ వైద్యుల నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన సింగరేణి ఉద్యోగులతో పారామెడికల్ పోస్టులను భక్తి చేయాలని అన్నారు.సింగరేణిలో వైద్య సహాయం మెరుగుపరచడానికి 9 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సింగరేణి డైరెక్టర్ పా కె వెంకటేశ్వర్లును ఆయన కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు.టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన దీక్షలో మాజీ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సీతామహాలక్ష్మి, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కే సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పార్లపల్లి రవి, కొత్తగూడెం కొత్తగూడెం కార్పొరేట్ ఇల్లందు, మణుగూరు, భూపాలపల్లి రామగుండం డివిజన్ 123 శ్రీరాంపూర్ బెల్లంపల్లి డివిజన్ ఉపాధ్యక్షులు గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్, జాఫర్ హుస్సేన్, నాగలి వెంకటేశ్వర్లు, బడితల సమ్మయ్య, నాకెల్లి నాగేల్లి సాంబయ్య, ఐలి శ్రీనివాస్, వడ్డేపల్లి శంకర్, లక్ష్మణ్, మల్రాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ఐరన్ మ్యాన్ ఆఫ్ జేఎస్‌జేబి

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రశంసించిన కేంద్రం
- మండల స్థాయి అధికారులు, ఫీల్డ్ సిబ్బందికే అభినందనలు

**కొత్తగూడెం జూన్ 4 నవభూమి ప్రతినిధి:** భారత ప్రభుత్వం జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జల సంచాయి జన భాగిదారి కార్యక్రమంలో విజేత జిల్లాల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెజెంటేషన్‌కు ప్రత్యేకమైన ప్రశంసలు లభించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించిన హెూల్ ఆఫ్ గవర్నమెంట్, హెూల్ ఆఫ్ సొసైటీ భావనను అత్యంత ప్రభావవంతంగా ఆచరణలోకి తీసుకువచ్చిన జిల్లాగా గుర్తింపు పొందింది. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ఆంగన్‌వాడీ కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లు, జూనియర్ కళాశాలలు, రైతు వేదికలు, పోలీస్ స్టేషన్లు, పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, వాటర్ ట్యాంక్ ప్రాంతాలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు, రోడ్ల ఇరువైపులా, ఇలా వివిధ ప్రదేశాలలో మొత్తం 29,103 ఇంకుడు గుంటలు పూర్తి చేయడం జరిగింది. ఇంకా 2,581 ఇంకుడు గుంటలు నిర్మాణం ప్రగతిలో ఉన్నాయి.ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఫాం పాండ్స్ (నీటి కుంటలు) మంజూరు చేశారు. ఇప్పటివరకు 1,100 మాస్ మార్కౌట్ చేసి, ఇందులో 399 కుంటలు నిర్మాణంలో ఉన్నాయి. పెద్ద రైతులు కూడా తమ స్వంత ఖర్చుతో ఫాం పాండ్స్ త్రవ్వి మద్దతు తెలియజేశారు.సింగరేణి వారు, ఐటీసీ వారు కూడా కొన్ని వాటర్ రీచార్జ్ స్ట్రక్చర్లు వారి నిధులతో పూర్తి చేశారు.కలెక్టర్ జితేష్ పాటిల్, అన్ని ప్రభుత్వ భవనాల వద్ద కనీసం 1%ఇ1ఇ%1 మీటర్ల ఇంకుడు గుంటలు క్రొత్తవి ఏర్పాటుచేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా ముందుగానే తగిన చర్యలు తీసుకోవాలన్న సంకల్పంతో అధికారులు స్వయంగా శ్రమదానం చేసి వాటిని నిర్మించారు. ఈ కృషిని చూసిన ప్రజలు ప్రేరణ పొందుతూ, తమ స్థాయిలో భాగస్వామ్యం చేశారు. ఫలితంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తం ఇంకుడు గుంటలతో నిండి కనిపిస్తోంది. ఇది ప్రభుత్వ యంత్రాంగం మరియు సమాజం కలిసినపుడు సాధ్యమయ్యే విజయానికి ఓ ప్రతీకగా నిలిచింది.అలస్యంగా ప్రారంభించినా, 29,103 నిర్మించి కేటగిరీ 3లో నిలిచిన జిల్లాకు కేంద్రం నుంచి సి ఎస్సార్ మద్దతు అందించె హామీ లభించింది.భారత ప్రభుత్వ అధికారులు, మంత్రి ప్రశంసలు మండల స్థాయి అధికారులు, ఫీల్డ్ సిబ్బందికే చెందుతాయన్నారుకలెక్టర్ జీతే ష్ వి పాటిల్..వారే ఈ విజయానికి శ్రమించిన నిజమైన శ్రేయోభిలాషులు. ఇంకుడు గుంటల ప్రచారాన్ని అర్థంతో స్వీకరించి, అంకితభావంతో అమలు చేసిన వారందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు.















## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**కొత్తగూడెం జూన్ 4 నవభూమి ప్రతినిధి:** భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. జూన్ 20 వరకు నిర్వహించు రెవిన్యూ సదస్సులలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం బంగారు చిలక గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతిలో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్–బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అలాగే నిర్దేశిత గడువు లోపు భూములు పరిష్కరిస్తారన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్‌ను అదేశాంచారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, లక్ష్మీదేవిపల్లి తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని సంతోషంగా గడపాలి





**దమ్మపేట జూన్ 4 నవభూమి:** ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు శుభాకార్యాలలో పాల్గొన్నారు.ముందుగా దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో గడ్డం వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువుని ఆశీర్వదించారు. అనంతరం నాచారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు చల్లగుళ్ల నాగేశ్వరరావు పదవీ విరమణ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ తో కలసి పాల్గొని ఘనంగా సన్మానించారు. అనంతరం గణేష్పాడు గ్రామంలో యర్రగొర్ల వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం అశ్వారావుపేట మండలం భీమునిగూడెం గ్రామంలో తాటి నాగార్జున కుమార్తె ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న నల్లగట్ల వెంకట క్రిష్ణ ప్రసాద్ ఆకస్మిక మృతి



**ఖమ్మంనగరం, నవభూమి, జూన్ 4:** చిరునోముల ప్రభుత్వ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న నల్లగట్ల వెంకట క్రిష్ణ ప్రసాద్ ఆకస్మిక మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం మామిళ్లగూడెంలోని వారి నివాసంలో వెంకట క్రిష్ణప్రసాద్ భౌతికాయానికి పుష్పగూచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు.

### భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో

# దరఖాస్తుల స్వీకరణ

◆ అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి ◆ భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం



**ఖమ్మం/ముదిగొండ,నవభూమి, జూన్ 4:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును తనిఖీ చేసి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. రెవెన్యూ సదస్సు నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ తహసీల్దార్ సునీత ఎలిజబెత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు:డిఎస్పి

**జూలూరుపాడు, జూన్ 04 (నవ భూమి ప్రతినిధి)** ఆరుగాలం శ్రమించి మట్టి నుంచి దేశానికి అన్నం పెట్టే రైతుకు నకిలీ విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డి ఎస్ పి షేక్ అబ్దుల్ రెహమాన్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వ్యాపారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డి ఎస్ పి హాజరయ్యారు.ఈసమావేశంలో మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు అక్రమ సంపాదన కోసం రైతులను మోసం చేయవద్దని అన్నారు.వ్యాపారులు విత్తనాలు విక్రయించే విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పలు సూచనలు చేశారు.క్రమం తప్పకుండా రిజిష్టర్ మెయింటైన్ చేయాలని స్టాక్,ఇన్వాయిస్, సేల్, బ్యాలన్స్ తదితర అంశాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ గా ఉండాలని చెప్పారు.లూస్ విత్తనాలు విక్రయించ వద్దని చెప్పారు.విత్తనాలు కొన్న ప్రతి రైతుకు రసీదు ఇవ్వాలని అతని సెల్ నెంబర్ వివరాలు ఉండాలని తెలిపారు. షాప్ వద్ద కాకుండా గ్రామాలలో విచ్చల విడిగా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ లో పోలీస్,రెవెన్యూ,వ్యవసాయ అధికారులు సభ్యులు గా ఉంటారని చెప్పారు. ఆకస్మిక దాడులు చేస్తామని హెచ్చరిక చేశారు.ఈ కార్య క్రమంలో స్థానిక సి ఐ ఇంద్రసేనా రెడ్డి, ఎస్సై బాదావత్ రవి,ఎరువులు,పురుగు మందుల వ్యాపారుల సంఘం జిల్లా గౌరవ సలహా దారు లేళ్ల వెంకటరెడ్డి,మండల





అధ్యక్షులు మంగ ముడి నాగేశ్వర రావు,బాదావత్ బాలాజీ, ఆళ్ల శ్రీను,మధు బాబు,కల్యాణపు ప్రసాద్,మువ్వా రమేష్,అడపా సురేష్,వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక రాష్ట్ర సాధనలో.. కేసీఆర్ పాత్ర మరువలేనిది

**రామవరం, నవభూమి:**‘ఎవరు అవునన్నా.. కాదన్నా.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర మరువలేనిది. రాష్ట్ర సాధన కోసం ఆయన ఎత్తుగడలు, వాక్చాతుర్యంతో హింసకు తావు లేకుండా శాంతియుత పద్ధతుల్లో రాష్ట్రాన్ని సాధించారని చెప్పడంలో అతిశయోక్తి లేదు’ అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ప్రగతి వనంలో సింగరేణి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర సాధన సమయంలో కేసీఆర్‌కు వెన్నంటి ఉండి నడిపించిన ప్రొఫెసర్ జయశంకర్, విద్యాసాగర్‌రావు, మేధావులు, కవులు, కళాకారులు, కార్మిక, కర్షక లోకం, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు అందరూ కలిసి కొట్లాడటం వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. దేశవ్యాప్తంగా పబ్లిక్ సెక్టార్లలో సింగరేణి సంస్థ ఒకటి అని, దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద సంస్థ సింగరేణి అని అన్నారు. సింగరేణి కార్మికులు నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడైనా విపత్తు సంభవిస్తే తమవంతు సాయంగా విరాళం ఇచ్చి పెద్ద మనసు చాటుకున్నారని గుర్తు చేశారు.ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర మరువలేనిదన్నారు. ఉద్యమంలో ఏమీ ఆశించకుండా మనస్సు, ధ్యాస, శ్వాస తెలంగాణ అని నమ్మి సకల జనుల సమ్మెలో 42 రోజులపాటు పాల్గొని తెలంగాణపై వారికున్న మక్కువను చాటారన్నారు. అనంతరం ఉత్తమ కార్మికుడిగా ఎన్నికైన గట్టయ్యను సింగరేణి యాజమాన్యంతో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఏరియా జీఎం శాలెంరాజు, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, ఏరియా ఇంజినీర్ సూర్యనారాయణ రాజు, పలు సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల్లో స్టాక్ ప్రదర్శించాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### రేషన్ షాపు ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**ఖమ్మంనగరం, నవభూమి, జూన్ 4:** రేషన్ షాపుల్లో స్టాక్ నిల్వలు ప్రదర్శించాలని, కార్డుదారులకు సమయానికి సన్న బియ్యం అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, స్థానిక జూబ్లీపురా లోని రేషన్ షాపు ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ షాపులో నిల్వ, ఈ-పాస్ మిషన్, తూకం మిషన్లను తనిఖీ చేశారు. తూకంలో తేడాలు రావద్దని తెలిపారు. స్టాకు వివరాలు ప్రదర్శించాలని, నిర్ణీత సమయంలో షాపు తెరచివుంచాలని, రేషన్ పంపిణీ లో కార్డుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు

## విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం

# అందించాలి:జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ప్రభుత్వ విద్యా సంస్థలో చదువే పిల్లలకు మనస్సు పెట్టి ప్రేమ పంచాలి
- మంచి ఆరోగ్యం ఉంటేనే విద్యార్థులు చదువు మీద శ్రద్ధ చూపెడుతారు










**ఖమ్మం నవభూమి బ్యూరో, జూన్ 04:**విద్యార్థులకు వంట సిబ్బంది ప్రేమతో నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం రఘునాథపాలెం మండలం కోయచెలక క్రాస్ రోడ్ వద్ద ఉన్న గురుకులం (శారద కాలేజ్) లో ఖమ్మం జిల్లాలోని సాంఘీక సంక్షేమ శాఖ, విద్యాశాఖ పరిధిలో నడిచే నివాస విద్యా సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న వంట సిబ్బందికి నైపుణ్య మెరుగుదల శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నివాస పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన, రుచికరమైన ఆహారం అందించడంలో వంట సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే శిక్షణ ద్వారా విద్యార్థులకు మరింత మేలైన పోషకాహారం అందించడం సాధ్యమవుతుందని తెలిపారు. పిల్లలకు ప్రేమతో అమ్మలాంటి రుచితో భోజనం వడ్డించాలని అన్నారు. వంట సిబ్బంది అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువు పై దృష్టి పెడ్డుతారని వివరించారు. మన సొంతబిడ్డల వలే ప్రభుత్వం విద్య సంస్థలో చదువుకునే పిల్లలకు ఎక్కడ రాజీపడకుండా మీ తోడ్పాటు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. వంట సిబ్బందికి శుభ్రత ప్రమాణాలు, పోషకాహారం ప్రాముఖ్యత, సమయ పాలన, భోజన నిర్వహణ వ్యవస్థలు, ఆధునిక వంట పద్ధతులు, వంటగదిలో సామగ్రి వినియోగం, ప్రభుత్వ అమలుచేసే మెనూ ప్రణాళిక ఆహార నాణ్యతపై నియంత్రణ లాంటి పద్ధతులు పాటిస్తూ వంట సిబ్బంది తాము అందించే భోజన సేవల నాణ్యతను మరింత మెరుగుపరచగలరని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం ఫుడ్ ఇన్స్పెకన్ వాహనం ను కలెక్టర్ పరిశీలించి యంత్రాల పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, ఫుడ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు పూర్తి





**ఖమ్మం/కూసుమంచి,నవభూమి, జూన్ 4:** గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం మంత్రి కూసుమంచి మండలంలో పర్యటించి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ, పలు రోడ్డు నిర్మాణ పనులకు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి, కూసుమంచి మండలానికి చెందిన 348 మంది లబ్ధిదారులకు దాదాపు కోటి 6 లక్షల రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. గట్టుసింగారం గ్రామంలో 23 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, చేగొమ్మ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 13 లక్షల 50 వేలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, గైగొళ్లపల్లి గ్రామంలో గైగొళ్లపల్లి నుండి బచ్చోడు వరకు 4 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పాలేరు గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన అనంతరం, జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో 13 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, నాయకన్ గూడెం గ్రామంలో 90 లక్షల అంచనా వ్యయంతో సూర్యాపేట - అశ్వారావుపేట రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట చిత్తశుద్ధితో అమలు చేస్తుందని అన్నారు. చేగొమ్మ గ్రామానికి మొత్తం ఇప్పటి వరకు 9 కోట్ల 63 లక్షల అభివృద్ధి పనులను మంజూరు చేసామని అన్నారు.చేగొమ్మ నుంచి కొండాపురం వరకు 4 కోట్ల 40 లక్షల రూపాయలతో, చేగొమ్మ నుంచి చిలక గూడెం వరకు 2 కోట్ల 70 లక్షల రూపాయలతో బీటి రోడ్డు నిర్మాణ పనులు, జీళ్ల చెరువు నుంచి చేగొమ్మ వరకు 40 లక్షలతో రోడ్డు మరమ్మత్తు పనులు, చేగొమ్మ నుంచి ముత్యాల గూడ వరకు కోటి 43 లక్షలతో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. చేగోమ్మ గ్రామంలోని ఎంపీపీఎస్ లో అదనపు తరగతి గది నిర్మాణ పనులకు 13 లక్షల 50 వేలతో, 20 లక్షలతో పంచాయతీ భవనం, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రం, 20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు మంజూరు చేశామని అన్నారు. చేగొమ్మ గ్రామంలో మొదటి విడతగా 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అనర్హులకు ఎవరికైనా ఇండ్లు పొరపాటున మంజూరు చేస్తే వెంటనే రద్దు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు. పాలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తర్వాత మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల వేరు వేరుగా ఏర్పాటు చేసే దిశగా భూమి గుర్తించాలని, హైస్కూల్, ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఫాలో అప్ చేసి ప్రభుత్వం నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతకుముందు కూసుమంచి మండల కేంద్రంలో పాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిధిల భవనం స్థానంలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని మంత్రి పరిశీలించి పలు సూచనలు అందించారు. పాత జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపయోగ పడే చెక్క ఉంటే పక్కకు పెట్టి ఉపయోగంలోకి తీసుకొని రావాలని అన్నారు. చెట్లను తొలగించకుండా జూనియర్ కళాశాల నిర్మాణ పనులు పకడ్బందీగా ప్లాన్ చేయాలని, పిల్లలకు ఓపెన్ గ్రౌండ్ పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఎంపీపీఎస్ స్కూల్ హెడ్ మాస్టర్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# గుడిమల్లవాసి చేకూరి సుధాకర్‌కు ఇంజినీరింగ్‌లో డాక్టరేట్



**ఖమ్మం రూరల్, జూన్ 04 :** ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, గుడిమల్ల గ్రామానికి చెందిన చేకూరి సుధాకర్ ఇంజినీరింగ్ ఈసీఈ విభాగంలో జేఎన్‌టీయూహెచ్ నుండి డాక్టరేట్ అందుకున్నాడు. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ 13వ స్నాతకోత్సవంలో యూనివర్సిటీ వీసీ టీకెకె రెడ్డి, ఛాన్సలర్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో డాక్టరేట్ పట్టాను బుధవారం అందుకున్నాడు. నెట్‌వర్క్ లైఫ్ టైం ఎన్‌హ్యాన్స్‌మెంట్ టెక్నిక్స్ ఫర్ వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్ అనే అంశం మీద జేఎన్‌టీయూహెచ్ ఆచార్యులు డాక్టర్ సత్య సావిత్రి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ లభించింది.

# జన హృదయ నేత మదన్‌లాల్‌కు ఘన నివాళి

**కారేపల్లి, నవభూమి:** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, దివంగత బానోత్ మదన్‌లాల్ సంస్మరణ సభను బీఆర్ఎస్ సింగరేణి మండలం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగిన ఈ సంతాప సభకు పలు పార్టీల నాయకులు హాజరై మదన్‌లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గిరిజన బంజారా జాతిలో పుట్టిన మదన్‌లాల్ అన్ని వర్గాల సంక్షేమం కోసం పరితపించినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఐదేళ్ల పాటు నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించినట్లు చెప్పారు. ఆయన మరణం నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు వాంకుడోత్ జగన్, ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, రైతు బంధు మాజీ కన్వీనర్ హనుమకొండ రమేశ్, మాజీ ఎంపీటీసీలు జడల వసంత, పెద్దబోయిన ఉమాశంకర్, మాజీ సర్పంచులు ఇస్రావత్ బన్సీలాల్, బానోత్ కుమార్, భూక్య రమణ, గూగులోత్ సక్రూనాయక్, ఉద్యమ నాయకులు జడల వెంకటేశ్వర్లు, భూక్య చందునాయక్, బీఆర్ఎస్ నాయకులు షేక్ గౌసుద్దీన్, గంగారబోయిన సత్యం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, సీపీఎం మండల కార్యదర్శి కుందనపల్లి నరేంద్ర, సీపీఐ ఎంఎల్ (న్యూడేమోక్రసీ)మండల కార్యదర్శి వై. ప్రకాశ్, తేజ నాయక్, అంబేద్కర్ సంఘం నాయకుడు అదెర్ల రాములు, విశ్రాంత ఉద్యోగి బానోత్ రాములు, ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ప్రజలకు నిర్విరామంగా అందించిన

# సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు

















**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, జూన్ 04:** దశాబ్దాల కాలంగా ప్రజలకు నిర్విరామంగా వివిధ దశలలో సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో మే నెలలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవి విరమణ పొందిన 12 మంది ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. మే నెలలో ఖమ్మం జిల్లాలో అటవిశాఖలో పనిచేసిన జి. గురువయ్య, వైద్యశాఖలో వివిధ హోదాలో పనిచేసిన యం. మెహన్, జి. ఉమాదేవి, ఎన్. వసంత, వై. సరస్వతి, సిహెచ్. రాజ కొమురమ్మ, పంచాయతీరాజ్ శాఖలో పనిచేసిన టి. నాగేశ్వరరావు, వై.వి. రమణ, వంట సిబ్బందిగా సేవలు అందించిన జి. అప్పమ్మ పశుసంవర్ధక శాఖలో యండి.రఫీ అహ్మద్ ప్రభుత్వ విధులలో పనిచేసి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియ జేశారు. పదవి విరమణ పొందిన వారు వారి విధుల పట్ల మంచి మార్పు తీసుకుని వచ్చారని, మంచి సేవలను చిత్తశుద్ధితో కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. పదవి విరమణ పొందిన ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని, నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని, ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే, మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు. ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు. పదవి విరమణ పొందిన వారు వారి యొక్క అనుభవాలను వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు చాలా కష్ట పడేవారని, ఆ రోజులలో ప్రభుత్వ వైద్యం మాత్రమే అందుబాటులో ఉండేదని, అధికంగా కేసులు వచ్చినప్పటికీ విసుగు చెందకుండా మంచి సేవలు అందించే వారని, వారితో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఉద్యోగు లను ప్రోత్సహిస్తూ చేసే పనికి ఎప్పటి కప్పుడు ప్రశంసిస్తూ ఉత్సాహంగా పనిచేసేలా చేశారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని కుటుంబ సభ్యులతో కలిపి ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అంతకుముందు కలెక్టర్, ఖమ్మం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి గా 2008 నుండి 2012 జులై వరకు పనిచేసి పదవీ విరమణ పొందిన బి. రమాదేవితో ప్రత్యేకంగా వారి ఉద్యోగ ప్రస్థానం గురించి ప్రశ్నలు, వారి ఉద్యోగ జీవితంలో ఎదుర్కొన్న ఆటుపోట్ల గురించి తెలుసుకొని, వారితో అధికారులు, ఉద్యోగులకు స్ఫూర్తి ని అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, కలెక్టరేట్ ఏవో అరుణ, సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంచుపల్లిలో అటవీ చట్టాలపై గ్రామస్తులకు అవగాహన

**రామవరం, నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం, పెనగడప పంచాయతీ పరిధిలోని జగ్గారం, గడ్డి గుట్ట, పాలవాగు గ్రామాల చుట్టుపక్కల ఉన్నటువంటి అటవీ భూమికి ట్రెంచ్ కొట్టే పనులు నిర్వహిస్తున్న సమయంలో ఈ మూడు గ్రామాల ప్రజలు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లపై కర్రలు, రాళ్లతో దాడికి పాల్పడిన విషయంపై తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం జగ్గారం గ్రామంలో ఫారెస్ట్, రెవెన్యూ, పోలీస్ అధికారులు గ్రామస్తులకు అటవీ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీఓ కోటేశ్వరరావు మాట్లాడుతూ.. మూడు గ్రామాల వాసులు ఇప్పటికే సుమారుగా 1,200 ఎకరాల వరకు అటవీ భూమిని సాగు చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ గ్రామాల చుట్టుపక్కల ఉన్నటువంటి అటవీ భూములను కూడా చెట్లు నరికి సాగు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అటవీశాఖ అధికారులు గమనించి ఫారెస్ట్ భూమి చుట్టూ ట్రెంచ్ తీసే కార్యక్రమాన్ని చేస్తుండగా తమ సిబ్బందిపై దాడి చేశారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. అధికారులపై దాడి చేయడం చట్టరీత్యా నేరమన్నారు. మరొకసారి అధికారులపై దాడికి పాల్పడితే ఫారెస్ట్ చట్టం ప్రకారం వారిని అడవి నుండి పంపించేందుకు పూర్తి అధికారం ఉందని తెలిపారు. చుంచుపల్లి మండల తాసీల్దార్ పి. కృష్ణ మాట్లాడుతూ.. అటవీ సంపదను ఎవరైనా కొల్లగొట్టినా, ఫారెస్ట్ పరిధిలో ఉన్న భూమికి ట్రెంచ్ కొట్టే సమయంలో అధికారులపై దాడులకు పాల్పడినా వారిని బైండోవర్ చేయాలన్నారు. కొత్తగూడెం టూటౌన్ సీఐ ప్రతాప్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉన్న అధికారులపై దాడులు చేయవద్దని, మీకు ఏదైనా సమస్య ఉంటే ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, తాసీల్దార్, ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. మరొకసారి దాడులకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. మరోమారు అధికారులపై దాడులకు పాల్పడితే జైలు జీవితం అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామవరం ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్, సెక్షన్ అధికారులు, టూ టౌన్ ఎస్ఐ, పోలీసు సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

